ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.09.2024 సమయం 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1.రాష్ట్ర పర్యాటక ప్రాంతాల అభివృద్ధి లో యువత భాగస్వాములు కావాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.

2.తిరుపతి లడ్డు విషయంలో అపచారం జరిగిందని , సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షిస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు.

3.నిన్న ప్రకటించిన దసరా బోనస్ , ఒక బోగస్ అని... సింగరేణి కార్మికుల కష్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోందని బీఆర్ఎస్ ఆరోపించింది.

4.రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు , రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలియజేసింది. భువనగిరిలో నిన్న రాత్రి అత్యధికంగా 103 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**JUPALLY-TOURISM:** రాష్ట్ర పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. చారిత్రక , వారసత్వ కట్టడాలు , ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, ప్రకృతి–వన్య ప్రాణులు , సాహస కార్యకలాపాలకు అనువైన ఎన్నో ప్రదేశాలు తెలంగాణలో ఉన్నాయని, వాటిని సందర్శించి... ప్రాచుర్యం కల్పించాలని యూట్యూబర్స్ , సామాజిక మాధ్యమాల ప్రముఖులకు మంత్రి కోరారు. అంతర్జాతీయ పర్యాటక వారోత్సవాల్లో భాగంగా బుద్ధవనం థీమ్ పార్కుకు విస్తృత ప్రచారం కల్పించేందుకు చేపట్టిన "రైడ్ టు నిర్వాణ బైక్ ర్యాలీని జూపల్లి కృష్ణారావు జెండా ఊపి

ప్రారంభించారు. బేగంపేటలోని టూరిజం ప్లాజా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నాగర్జునసాగర్ బుద్ధవనంలో ముగుస్తుంది. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ - హైదరాబాద్ బైక్ రైడర్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ద్విచక్రవాహనాదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రానికి విదేశీ పర్యాటకులను ఆకర్షించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. నాగార్జున కొండ.. చారిత్రక ప్రాముఖ్యతను మరింత ఇనుమడింపజేసి , బౌద్ధ సంస్కృతి వారసత్వాన్ని ఈ తరానికి తెలియజేయాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , ఎండీ ప్రకాష్ రెడ్డి , పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి పాల్గొన్నారు. MSL

**TTD :** ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన తిరుపతి లడ్డు విషయంలో అపచారం జరిగిందని , సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షిస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా హిందువుల మనో భావాలను దెబ్బతిన్నాయని , ఇందులో తమిళనాడు వ్యక్తులకు ప్రమేయం ఉందని ఆరోపించారు.
మరోవైపు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఉండవల్లిలో సమావేశం అయ్యారు. లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆలయ ఈవో శ్యామలరావు ముఖ్యమంత్రికి నివేదిక అందజేయనున్నారు. RNU HEAD

**TTD***

తిరుమల శ్రీవారి అంగప్రదక్షిణం టికెట్లు రేపు ఉదయం పది గంటలకు అందుబాటులోకి వస్తాయని తిరుమల తిరుపతి దేవస్థానం తెలియజేసింది. టికెట్ల కోసం ttddevasthanams.ap.gov.inలో చూడాలని సూచించింది.

PN

**CMRF :** రాష్ట్రంలో ఇటీవల వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి... గీతం విశ్వ విద్యాలయం కోటి రూపాయల విరాళం అందజేసింది. జూబ్లీహిల్స్

నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి , గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు ఎమ్. శ్రీభరత్ ఈ రోజు చెక్కు అందజేశారు.

RNU HEAD

**HYDRA:** హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్-హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ లోని కుకట్‌పల్లి నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. మరోవైపు సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీలోనూ హైడ్రా అక్రమ నిర్మాణాలను ఈ రోజు కూల్చివేస్తోంది. కిష్టారెడ్డి పేట , పటేల్ గూడ పరిధిలోని సర్వే నెంబర్లు 12 , 164లో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగిస్తున్నారు.

DESK/ PTC SANGAREDDY

**SWACHHATHA HI SEVA-BYTE:** జగిత్యాల జిల్లాలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని జగిత్యాల డిఆర్డిఓ రఘువరన్ చెప్పారు. ఈ విషయమై ఆయన మా ఆకాశవాణి ప్రతినిధి మహాదేవ్ శర్మతో మాట్లాడుతూ...

**(BYTE)**

**KTR-SINGARENI:** నిన్న సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చింది దసరా బోనస్ కాదు అది బోగస్ అని బీఆర్ఎస్ కార్యనిర్వాహ అధ్యక్షుడు కే.తారక రామారావు విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి కార్మికుల కష్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందోని, ప్రతి సింగరేణి కార్మికుడు కనీసం లక్షా 80వేలు నష్టపోయాడని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో ఒక్కొక్క కార్మికుడికి అత్యధికంగా 32% వాటా ఇచ్చామని , కాంగ్రెస్ 33 శాతం వాటా ఇస్తున్నామని చెప్తున్నా వాస్తవ లెక్కలు చూస్తే 16.9% మాత్రమే ఇస్తోందని పేర్కొన్నారు. కార్మికులు పోరాడకపోతే సింగరేణిని ప్రైవేటుపరం చేస్తారని చెప్తూ సింగరేణి సమస్యలపై తమ సింగరేణి బొగ్గు గని కార్మిక సంఘం ద్వారా పోరాటం చేస్తామని కేటీఆర్ అన్నారు.

RNU HEAD

**SINGARENI:** బొగ్గు గనులను వేలంపాటలో పెట్టకుండా సింగరేణికే ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మెమోరాండం ఇవ్వడానికి మంచిర్యాల జిల్లాలోని SRP-1 గని వద్ద సీపీఎం పార్టీ సంతకాల సేకరణ చేపట్టింది. ప్రభుత్వం బొగ్గు గనులను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకు బొగ్గు వేలంపాటకు అనుమతిచ్చిందని ఆ పార్టీ ఆరోపించింది. వేలంపాట అమలైతే సింగరేణి సంస్థ నష్టపోతుందని , దీనిని సింగరేణి కార్మికులు , ప్రజా సంఘాలు , అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని సీపీఎం పిలుపునిచ్చింది.

పీటీసీ, మంచిర్యాల

**CLP Meeting:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ లో ఈ సాయంత్రం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. మంత్రులు , కాంగ్రెస్ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ-టీపీసీసీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరుగుతున్న ఈ తొలి సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు , పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయం , ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం సహా పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉందని సమాచారం. DESK

**WEATHER UPDATE:** బంగాళాఖాతంలో నెలకొన్న ఆవర్తనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు , రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. వర్ష ప్రభావం అధికంగా ఉన్న దక్షిణ తెలంగాణ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. కాగా , నిన్న రాత్రి హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉరుములు , మెరుపులతో భారీవర్షం కురిసింది. భువనగిరిలో అత్యధికంగా 103 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా , హైదరాబాద్ గోల్కొండలో 2 గంటల వ్యవధిలో 90 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. నగరంలోని పలుచోట్ల లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు చేరింది. ఇక , బంగాళాఖాతంలో రేపు మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

ఈదురు గాలులు, మెరుపులతో వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని GHMC కమిషనర్ ఆమ్రపాలి కాట సూచించారు. వర్షం కురిసే సమయంలో విద్యుత్ స్తంభాలు వద్ద , నాళాల వద్ద నిలబడవద్దన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ,జి హెచ్ ఎం సి హెల్ప్‌లైన్ 04-2111 1111 నంబర్ సంప్రదించాలని కోరారు.

PN & NSD & MSL

**POSHANA:** సెప్టెంబర్ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా తల్లులకు , పిల్లలకు అవసరమైన ఆహార వైవిధ్యాలపై అవగాహన కల్పిస్తున్నామని ఆ జిల్లా ప్రాజెక్టు అధికారి డి. రమాదేవి తెలిపారు. ఈ విషయమై ఆమె మా ఆకాశవాణి ప్రతినిధి బండారి నర్సింగరావుతో మాట్లాడుతూ...
**(BYTE)**

**BONUS-NIRMAL**: ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చెప్పారు. నిన్న సాయంత్రం జిల్లా కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... సన్నరకం వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అమలు చేసి, ప్రతి రైతు మద్దతు ధర పొందేలా చూడాలని సూచించారు.
PTC, NIRMAL

**IICT:** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) హైదరాబాద్ లో తాత్కాలిక ప్రాతిపదికన ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ వంటి 26 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ నెల 27 నుంచి 30 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఐఐసీటీ ఒక ప్రకటనలో తెలియజేసింది.
PN

**KTR:** కాంగ్రెస్ ప్రభుత్వంలో లంచాలు పెరిగిపోయాయని, కారణాలు లేకుండానే అధికారులు ఫైళ్లను ఆపుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్న మున్సిపల్ శాఖ పరిధిలోని హెచ్ఎండీఏలో భారీ ఎత్తున పేరుకుపోతున్న ఫైళ్లు దేనికి సంకేతమని ఆయన తన ఎక్స్ ఖాతాలో ప్రశ్నించారు.